పత్రికా ప్రకటన

తేది:19.01.2024

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. శుక్రవారం వర్శిటీ వేమన భవనంలోని వేమన చిత్రపటం మరియు వేమన విగ్రహానికి వర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వీసీ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ... తెలుగును నాలుదిశలా చాటాలని ప్రయత్నం చేసిన వారిలో వేమనను ముందు చెప్పుకోవచ్చని అన్నారు. మనుషులకు మంచి బుద్ధి ని భోదించాలని వివిధ ప్రాంతాలు తిరుగుతూ చెప్పిన మాటలు, తత్వాలు తెలుగు ప్రాంతాల్లోనే కాకుండా తమిళ ప్రాంతం, బాంగ్లాదేశ్, బర్మా లాంటి ప్రాంతాల్లో అయన పద్యలను విస్తరించారని అన్నారు. వేమన కేవలం తెలుగు వారు మాత్రమే అనుకోవడం లేదని, మన ప్రాంతం వారు అనడానికి, అయన కాలం ఫలనా అనడానికి లేదని.. ఒక ఆలోచనగా ఒక కాలాన్ని, ప్రాంతాన్ని నిర్ణయించుకున్నామని అన్నారు. కానీ ఆయన లోక కవిగా, ప్రజా కవిగా ప్రసిద్ధి చెందారన్నారు. వేమనను మనకంటే ముందు ఆంగ్లేయులే గుర్తించారని అన్నారు. సి పి బ్రౌన్ పూనుకొని ఆయన పద్యాలను సేకరించకపోయి ఉంటే మౌఖికంగా జనాల్లో నిలిచిపోయినటువంటి అన్ని పద్యాలు ఈరోజు నిర్జీవమై పోయేదని అన్నారు. తెలుగు ప్రాంతాల్లో తెలుగు నేర్చుకున్న వారిలో ఆయనను తెలియని వారు ఉండరని అన్నారు. వేమన పద్యాలను మన దగ్గరే కాకుండా తెలుగు తెలియకపోయినా, తెలుగు పదాలకు అర్థం తెలియకపోయినా శుభకార్యాలు, ఇతర కార్యకలాపాల్లో వేమన పద్యాలను పాడుకుంటూ ఉండటం మనం గమనించవచ్చని అన్నారు. ఆయన పద్యాలు సమాజానికి అవసరమని ఆయన పద్యాలు జ్ఞానాన్ని, తత్వాన్ని, నీతిని, ఉపదేశాలనిస్తున్నాయని, ఆయన పద్యాలు జీవితం ఎలా ఉంటుందో చెప్తుందని ఆయన పద్యాలను కొన్ని వినిపించారు. వేమన పద్యాలు 200 సంవత్సరాలు అయినా ప్రస్తుతం కూడా అక్షరసత్యంగా మనందరికీ అనుభవంలో ఉందని కొనియాడారు. అలాంటి మహానుభావుడుని మనమందరం గుర్తు చేసుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఏ కె వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... వేమన ప్రజల్లో సంచరిస్తూ ప్రజల కష్టనష్టాలను సూక్ష్మంగా పరిశీలించి తన అనుభవంలోకి వచ్చిన విషయాలను పద్య రూపంలో రూపంలో అలవోకగా చెప్పారన్నారు. ప్రజలకు అవసరమైన విషయాలను స్పష్టంగా ప్రస్తుత కాలానికి సైతం ఎంత బలంగా తెలియజేశారో గమనించవచ్చు అని అన్నారు. వేమన మనసుకు హత్తుకునే విధంగా రచనలు సాగించారని అన్నారు. వేమన మహాకవి లోక కవిగా, ప్రజాకవిగా ఆ మహనీయుడు మనకు ఎంతో సాహిత్య సంపదని ఇచ్చి వెళ్లారన్నారు. ఆయన ఇచ్చిన సాహిత్యసంపదలో కనీసం ఒక పది పద్యాలు నోటికి వచ్చిన మన జన్మ ధన్యమైపోతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన పద్యాలను రోజుకు ఒకటి వినడానికి ప్రయత్నించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నువ్వేమైనా జయంతిని పండుగ నిర్వహించుకోవడం మనందరి అదృష్టం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేమన విగ్రహానికి నివాళులర్పించారు.

- డా. ఎం. ఎస్. దుర్గా ప్రవీణ్, పీ ఆర్ ఓ, ద్రావిడ విశ్వావిద్యాలయం, కుప్పం


Vemana
(1652 - 1730 AD)
Sri Ganta Srinivasa Rao


Vemana
(1652 - 1730 AD)






emana
652 - 1730 AD)

